Regd. No. H. NL. 18.

50th Year of Publication ప్రెసలు స్వర్ణోత్సవ సంవత్సరం

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 21-3-1980

జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 649

Rtn. డి. సి. హరిబాబు

రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కు-లు జాబితాలు
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో తయారీ గ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 12

M. B., B. S. (Entrance)
B. E. & B. Tech (Entrance)
In 1979, We sent
96 Candidates
and got
14 Seats

Raju Tutorials
Phone : 1843
H. O. : Near V. R. College
Nellore.
B. O. : Opp. Fish Market,
Nellore.

# రసకందాయంలో రాజ్యసభ ఎన్నికలు!

★ కాంగ్రెస్ ఐ అభ్యర్థుల్లో పి. వి. పైచేయి!
★ ఇండిపెండెంటుగా చెన్నారెడ్డి అభ్యర్థి!
★ ప్రతిపక్షాలకు ఒక్కటీ దక్కకపోవచ్చు!

మా రాజకీయ పరిశీలకుడు

శాసనసభనుండి రాజ్యసభకు జరుగనున్న ఎన్నికలలో ప్రథమ ఘట్టం- నామినేషన్లఉపసంహరణ-ఈరోజు(21తేదీ)తో ముగుస్తుంది. ఇక సరిగ్గా వారంరోజుల తర్వాత, 28 తేదీన, ఎన్నికలు జరుగుతాయి. మొత్తం ఆరు స్థానాలకు 14మంది నామినేషన్లు వేశారు. వారిలో ఎంతమంది ఉపసంహరించుకుంటారో తేలనిదే ఎన్నికల స్వరూప స్వభావాలు స్పష్టంగా వెల్లడి కావన్నమాట వాస్తవమే అయినా, ప్రస్తుత వాతావరణాన్నిబట్టి పోటీ తీవ్రంగానే ఉండేట్లు కన్పిస్తోంది.

కేంద్రంలో ఇందిరాకాంగ్రెస్ అధికారానికి వచ్చినతరవాత రాష్ట్రంలో జరుగుతున్న తొలి ఎన్నికలివి. పైగా ఇటీవల రాష్ట్రరాజకీయాలలో జరగుతున్న పరిణామాలు, ఏర్పడుతున్న సంచలనందృష్ట్యా కూడా ఈ ఎన్నికలకు అధికప్రాధాన్యం వుంది. ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారికి కేంద్రంలోవున్న పలుకుబడి ఎంత-అన్నది ఈ ఎన్నికలూ, అభ్యర్థుల నిర్ణయాలతో స్పష్టంకాగలదని పరిశీలకులు భావించారు. ఐతే తీరా అభ్యర్థులజాబితా వెల్లడయేసరికి అందులో చెన్నారెడ్డిగారికి ముఖ్యులనదగిన వారెవరూ లేకపోవడం చాలామందికి ఆశ్చర్యం కల్గించింది. అంతేకాదు; అభ్యర్థుల ఎంపికలో పి. వి. నరసింహారావుగారి ప్రభావం బలంగా వుందనికూడా తేటతెల్లమయింది. కృష్ణమోహన్ వంటి అతిసన్నిహితులకి టిక్కెట్ తెచ్చుకోగల్గడంలోనే పి.వి.ది పైచేయిగావుందనిరుజువైంది. పైగా చెన్నారెడ్డిగారు సూచించిన ఒకటి రెండు పేర్లకు కొంత ఆమోదం లభించినట్లే వుండినా, కడపటికి అవి జాబితాలో లేకపోవడం జరిగిందని అంటున్నారు. అది చెన్నారెడ్డిగారికి ఆశ్చర్యం కల్గించిందని కూడా చెప్తున్నారు. అందులో నిజంవున్నా, లేకపోయినా, మొత్తంమీద ఈ జాబితాను బట్టి ఢిల్లీవర్గాల్లో చెన్నారెడ్డిగారికి మునుపటి పలుకుబడి లేదనిమాత్రం పరిశీలకులు భావిస్తున్నారు.

రాజ్యసభ అభ్యర్థులకు సంబంధించి మరొక విశేషం- చెన్నారెడ్డిగారికి ముఖ్యులైన అబ్దుల్‌మజీద్‌ఖాన్ ఇండిపెండెంట్‌గా పోటీచేయడం. ఇది కొంత ఊహాపోహలకు అవకాశం కల్గిస్తూంది. మజీద్‌ఖాన్‌కు టికెట్ యిప్పించడంలో ముఖ్యమంత్రి విఫలురై, ఆయనచేత ఇండిపెండెంట్‌గా పోటీ చేయిస్తున్నారని; ఆయన గెలుపు తన ప్రతిష్ఠగాపరిగణించుకొని ఓట్లువేయించగలరని అనుకుంటున్నారు.

శాసనసభలోని 206 స్థానాల్లో కాంగ్రెస్ ఐకి 250 మంది సభ్యులున్నారు ఆబలంతో ఐదుగురు అభ్యర్థులను సునాయాసంగా గెలిపించుకోగలగడమేగాక, ఆరవ అభ్యర్థికి దాదాపు ముప్పయిఓట్లుదాకా ఉన్నై

—కొరవ 7 వ పేజీలో

దేశంలోకెల్లా పెద్ద పరిశ్రమ - ఇనుము, ఉక్కు
నెల్లూరులోకెల్లా ఉత్తమ విక్రేతలు - రాజా స్టీల్స్

అందమైన భవనం ★★
ఆధునిక పరిశ్రమ ★★
అత్యాధునిక వర్క్‌షాపు ★★

★★ కట్టడం ఏదైనా
★★ దృఢత్వానికి
★★ మాది హామీ!

అన్ని సైజుల ఇనుపకమ్ములు, యాంగ్లర్లు,
బైండింగ్ వైర్లు, బోల్టులు, మేకులు
ఎన్నెన్నో ఇనుపసామాన్లు-
ఎంతెంతో స్వల్పమైన ధరలు!

★★ ఒకసారి రండి! ★★

రాజా స్టీల్స్
16/348, జవహర్‌లాల్ రోడ్,
4 టౌన్‌పోలీస్‌స్టేషన్ ప్రక్కన - నెల్లూరు - ఫోన్ : 1521

★★★ శుభాకాంక్షలు

సరిత నర్సింగ్ హోం

డాక్టర్ పూండ్ల శ్రీనివాసులురెడ్డి, డి. ఎల్. ఒ.
(చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు)
15/819 జేమ్స్ గార్డెన్, నెల్లూరు

7-3-80 తేది ప్రారంభించబడిన
శుభ సందర్భములో వారికి

మా శుభాకాంక్షలు

శ్రేయోభిలాషులు

డాక్టరు పి. శ్రీనివాసులురెడ్డి
శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు

బస్వారెడ్డి గోపాలరెడ్డి
లక్ష్మీపురం, నెల్లూరు

తేతిరెడ్డి నర్సారెడ్డి
పెప్సిన్ కంపెనీ

వడ్డి గోవిందరావు
స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా
మద్రాసు - 58

కేంద్ర బడ్జెట్ : ఒక పరిశీలన

# ఆశించినంత ఊహించినంత ఉత్తేజకరంగా లేదు!

డాక్టర్
డి. గోపాలకృష్ణమూర్తి

కాంగ్రెస్ ప్రభుత్వాలు ముప్పయి ఏళ్ళ తమ విధానంలో నిర్మించిన దేశ ఆర్థిక వ్యవస్థను, జనతా, లోక్‌దళ్ ప్రభుత్వాలు కేవలం ముప్పయి నెలలలో అస్తవ్యస్తం చేశాయి. నాయకుల వ్యక్తిగత వైషమ్యాలతో, పార్టీల చీలికలతో దేశ ఆర్థిక సుస్థిరత బలహీనమైంది, ఛిన్నాభిన్నమైపోయింది. ధరలు వాటి ప్రవర్తన రీతిలో పెరిగిపోయాయి. నిత్యావసర వస్తువుల కరువు ఏర్పడింది. ద్రవ్యోల్బణం ప్రమాదకరమైన స్థాయికి చేరుకున్నది. పారిశ్రామిక అశాంతి, ఉత్పత్తిని కుంటుపరచింది. బొగ్గు, ఉక్కు వంటి ఉత్పత్తులు పడిపోయాయి, ఎగుమతి దిగుమతుల మధ్య ఒక పెద్ద అఘాతం ఏర్పడింది. వీటికి తోడు చరణ్‌సింగ్ ప్రతిపాదించిన 2700 కోట్ల లోటుబడ్జెట్ పరిస్థితిని మరింత విషమింప చేసింది.

ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంతో పాటు సంక్రమించిన వారసత్వపు ఆస్తి-ఈ అస్తవ్యస్త ఆర్థిక పరిస్థితి. దీనిని చక్కదిద్ది, పట్టాలు తప్పిన దేశ ఆర్థిక రథచక్రాలను మళ్ళీ ప్రగతి పథం వైపుకు మళ్ళించడం సునాయాసమైన పని కాదు. కొత్త ప్రభుత్వం ఒక సవాల్‌గా ఎదుర్కోవలసిన విషమ పరిస్థితి ఇది.

అయితే ఎకనామిక్స్‌లో ప్రొఫెసర్ సంపాదకుడు డాక్టర్ హన్నా ఏటికిల్ వ్యాఖ్యానించినట్లు, ఈ గడ్డు పరిస్థితిలో దేశాన్ని పరిరక్షించగల ప్రతిభావంతుడైన ఆర్థిక మంత్రి మనకు లభించారు.

ఆర్థికమంత్రి శ్రీ ఆర్ వెంకట్రామన్ ఇటీవల ప్రవేశపెట్టిన 1980-81 సంవత్సరపు తాత్కాలిక బడ్జెట్ ఆయన ప్రతిభకు, దేశ పరిస్థితిపట్ల ఆయనకున్న అవగాహనకు ఒక ప్రత్యక్షనిదర్శనం. 1235 కోట్ల రూపాయల లోటుతో ఆయన ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

సహజంగానే ఈ బడ్జెట్ కోసం దేశం యావత్తు ఎంతో ఉత్కంఠతో ఎదురు చూసింది. కొత్త ప్రభుత్వం దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు ఏ పరిష్కారం ఆలోచిస్తున్న సంగతి, బడ్జెట్‌నుబట్టి తెలుసుకోవచ్చు గనుకనే ప్రజలు దీనిపట్ల ఇంత ఆసక్తి చూపారు.

అయితే ఈ బడ్జెట్ అందరినీ సంతృప్తి పరచలేకపోతున్నది. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు బడ్జెటు తీరుచూసి నిరాశ

—కొరవ 8 వ పేజీలో

# ఉన్నమాట—

★ సమితుల్లో అధికారుల పాలనకు ఉద్యోగుల ఏవగింపు!

★ సమితులకు పార్టీ అభ్యర్థిత్వాలు పార్టీకి నష్టదాయకం కాదా?

యథార్థవాది

పంచాయతీ ఎన్నికలను ఈసారికూడా వాయిదా వేయడం ఘోరమైన అన్యాయమండీ. అన్నారు ఒక ఉద్యోగి. ఉద్యోగి అంటే గుమాస్తానో గిమాస్తానో కాదు; గెజిటెడ్ హోదాగల ఉద్యోగి. అనధికార్లు అనవలసిన మాట నేనే అనవలసి వస్తున్నది అని అతనన్నాడు. సమితులలో సాగుతున్న అధికార్ల నిరంకుశ నీతిమాలిన పాలనకు మేమే రోసిపోయామనికూడా అన్నాడు.

అధికార్ల పాలన ఒక అధికారికే మొహం మొత్తిస్తే, ఇక అనధికార్లు ఎంతగా విసుగుచెందిపోయివుండాలో వూహించుకోవచ్చు.

బి. డి. ఓ అనేవాడు తనక్రింది ఉద్యోగులను ఎట్లా తన అదుపాజ్ఞలలో పెట్టుకోవాలో అనేది చూస్తున్నారు, అభివృద్ధి కార్యక్రమాలలో వారిని ఎంతవరకు వినియోగపెట్టుకోవాలో ఆలోచించడంలేదు. తోటి గజెటెడ్ ఆఫీసర్లను కూడా ఒక దాసీవారుగా చూస్తున్నారు. పనిచేసేవాళ్ళకు ప్రోత్సాహం లేదు. అనధికార్లు వుంటే ఇట్లా కాదు; పనిచేసేవారికి ప్రోత్సాహం లభించేది అని వాపోయాడు ఆ అధికారి.

ఇక ప్రజల అవస్థలు మరీ చేదుగా వుంటుంది. బి. డి. ఓ. పాలన అనేసరికి ఎవ్వరికీ నోరులేకుండా పోయింది; అధికులు సర్పంచ్‌లుకూడా నిస్సహాయులైనారు. అన్యాయమైనా, పక్షపాతమైనా పలకడానికి అవకాశం లేకుండాపోయింది. అందువల్లనే కొన్ని సమితులు దోపిడి రాజ్యాలైపోయాయి. అనధికార్ల పాలనైతే ఇంత ఇష్టారాజ్యంగా కొనసాగే వీలుండదు; ఉండనేవుండదు; ఎంత ఏలిన కూర్చున్నవాడైనా, ఒకసారి కాకుంటే ఇంకోసారి, ఒక విషయంలో కాకుంటే ఇంకోవిషయంలో ప్రజాభిప్రాయానికి తలఒగ్గక తప్పదు. అనధికారికి తప్పుచేసే టప్పుడు ప్రజల కండ్లలో మెదలతారు; ఎవరైనా అడుగుతారేమోననే భయం గుండెలో పొరలుతుంది. అదీకాక చేసినా చెయ్యకపోయినా, కనీసం ఎవరైనా చెప్పుకునేది అనధికారి వినక తీరదు. అందువల్ల ఎంత అధ్వాన్నమైనా అధికార్ల రాజ్యంకంటే, అనధికార్ల పాలనే ఎంతో మేలని అందరి అభిప్రాయం.

కాని ఈనాటి పరిస్థితుల్లో, అనధికార పాలన మాత్రం మెరుగ్గా వుండబోతుందా అనే సందేహం ఈ యథార్థవాదికి కలుగుతున్నది. ఎందువల్లనంటే చాలాచోట్ల బి. డి. ఓ.లు కాని, తక్కుంగల సమితి సిబ్బంది కాని శాసనసభ్యులచేతుల్లో బందీలుగా వున్నారు. వారు గీసిన గిరిని దాటలేని నిస్సహాయ స్థితిలో వున్నారు. వారు కాలితో చెప్తే తలతో చేసేటంతటి ప్రవృత్తిలో వున్నారు. పరోక్షంగా శాసనసభ్యుల్ని అనుసరిస్తే తమ పబ్బము గడచిపోతుంది కాబట్టి, వారు వారికి విధేయులుగా వర్తిస్తుంటారు. రేపు సమితి అధ్యక్షులుగా ఎన్నిక కాబోయేవారు శాసనసభ్యుల అభ్యర్థులు. అటువంటప్పుడు వారు మాత్రం అంతేగదా? కొత్త చట్టం ప్రకారం సర్పంచ్‌లం కొందరు తీసివేయబడ్డాయి; వారికి తమ గ్రామసమస్యలు చెప్పుకునే వీలులేదు. వెదకించడానికి ఓటు లేదు. అవిశ్వాసానికి అవకాశంలేదు. శాసనసభ్యుల్ని వుంటే వారు తమ స్వంతగ్రామం సంగతి చూసుకుంటారు కాని, తనను ఎన్నుకున్న అన్నిగ్రామాల యోగక్షేమాలు పట్టించుకోరు. అందువల్ల ఇప్పుడు బి. డి. ఓ.ల ద్వారా చెలాయించినట్లే, రేపు అధ్యక్షుల ద్వారా చెలాయించబోతారు శాసనసభ్యులు.

కాబట్టి ఎన్నికలు జరుగుతాయన్నా

—కొరవ 8 వ పేజీలో


కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్
వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంది బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త
నిప్పో
సూపర్ బ్యాటరీ

సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత : ఇండో నేషనల్.

నెల్లూరుజిల్లా ప్రాచీనతకు చారిత్రకాధారాలు

# దువ్వూరు పాటిదిబ్బల్లో వెయ్యేళ్లక్రితం చరిత్ర జాడలు!


దువ్వూరులో దొరికిన శాతవాహనుల కాలంనాటి నాణాలు

కృష్ణా పెన్నానదులమధ్య ప్రదేశంలో ప్రజటిసరకు ప్రాచీన చారిత్రిక అవశేషాలపై సంపూర్ణమైన సమగ్రమైన అన్వేషణ జరగలేదు. ఈ ప్రాంతాన్ని పాలించిన మౌర్యులకాలం, వాటిచరిత్రగానీ ఆ తర్వాత చరిత్రగానీమనకు ఇంతదాకా ఏమీతెలియదు. పెన్నా నదిని అశోక సామ్రాజ్యపు దక్షిణ సరిహద్దుగా చెప్పడంకూడా కేవలం ఊహామాత్రమే.

ఇటీవల దువ్వూరు, అల్లూరుగ్రామాల్లో దేవాలయ పరిశీలన పథకంలో భాగంగా, నేను, నా మిత్రులుకలిసి కొన్ని చారిత్రక ప్రాధాన్యంగల ప్రదేశాలను ఇటీవలనే గుర్తించగలిగాము. ఈ పరిశోధనకు తోడ్పడినవారు బుచ్చి డాక్టరు శ్రీ సీతారామారావు, ఆయన డాక్టరుగా ప్రసిద్ధులు కావడమేకాక, చారిత్రక పరిశోధనపట్ల పురావస్తు సేకరణపట్ల అత్యంతాసక్తికల్గిన

శ్రీ. ఇంగువ కార్తికేయశర్మ

జిజ్ఞాసువు. ఆయనవద్ద ఈ ప్రదేశాలకు సంబంధించిన ఎన్నో విలువైన, ముఖ్యమైన అవశేషాలు వున్నాయి. వాటినన్నింటినీ ఆయన మా అధ్యయనంకోసం ఇచ్చారు.

దువ్వూరులో శాతవాహన చక్రవర్తుల కాలానికిచెందిన అనేక నాణాలు, ఇతర అవశేషాలుకూడా లభించాయి. దువ్వూరు, నెల్లూరుకు వాయవ్యంగా 20 కిలోమీటర్ల దూరంలో పెన్నా ఎడమ ఒడ్డున వుంది. మధ్యయుగంనాటి శివాలయంఒకటి, కోటీశ్వరాలయం పేరుతో ఆ గ్రామంలోవుంది.

ఈ గ్రామం ప్రాచీన నామం దూర్వాపురి: దుర్వాసపురి అనిచెప్ప బడింది. ఈ గ్రామంలోవున్న ఒక దిబ్బ మంచి చారిత్రక స్థలం. కోటీశ్వరాలయాని దగ్గరలోనే ఈ దిబ్బవుంది.

స్థానికులు ఈ దిబ్బను పాటిమట్టికోసం తవ్వేస్తున్నారు. అందువల్ల ఆ స్థలంలోని అనేక చారిత్రక సాంస్కృతిక అవశేషాలు పాడుబడి పోతున్నాయి.

ఈ దిబ్బలో విస్తృతమైన పురావస్తు అవశేషాలు లభించాయి. ప్రాచీన చారిత్రిక కుండలు (కపురాలు), వస్తు అవశేషాలు, ఇనుప వస్తువులు దొరికాయి. అంతేకాకుండా, కొన్ని వెండినాణాలకూడా బయటపడినాయి. ఇవొక అద్భుతమైన కర్పటంలో వుండడం విశేషం. వీటిలో పాత్రీనమైనవి. వెండి పిద్దాంక నాణాలు

—కొరవ 8 వ పేజీలో

# ఆర్. టి. సి. లో దొంగటికెట్ల ముఠా!

అమలాపురం-తిరుపతి ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్ బస్సులో మొన్న 19 తేదీ దొంగటికెట్ల అమ్మకం బయటపడింది. ఆ బస్సులోని పందొమ్మిదిమంది ప్రయాణీకులకు కండక్టరు దొంగటికెట్లు యిచ్చాడు 286 రూపాయలు చేశాడట. ఒంగోలు స్క్వాడ్ ఇన్‌చార్జి శ్రీ ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీచేయగా ఈ దొంగతనం బయటపడింది.

ఆ కండక్టర్పు- పేరు వి. పాపారావు అట- ఒంగోలులో దింపేసి, సర్వీస్ నుండి సస్పెండ్ చేశారట. అంతే; అంతకుమించి ఆర్. టి. సి. అధికారులు దీనివిషయమై ఏ దర్యాప్తుజరిపింది తెలియదు. నిజానికిది చాలాలోతుగా శ్రద్ధగా దర్యాప్తుజరిపి, అనుమానాలు తేల్చవలసిన విషయం, ఆర్. టి.

ఒంగోలు

సి. అధికారులు అంతదూరం పట్టించుకుంటున్నారో లేదోగానీ, ఒంగోలు డిపోలో ఇట్లాంటి దగా ఇంతదాకా జరగలేదు.

ఈ దొంగటికెట్ల అమ్మకం రెండు విధాలుగా జరగడానికి అవకాశం వుంది. ఒకటి- పాతటికెట్ల అమ్మకం అయివుండవచ్చు. కండక్టర్లలో కొందరు స్వాములుంటారు- వాళ్ళు ప్రయాణీకులకు టికెట్లు ఇచ్చినట్లేయిచ్చి, తిరిగి తీసిపెట్టుకుంటుంటారు. ఆ పాత టికెట్లను మళ్ళీ కొత్త ప్రయాణీకులకు అమ్మి, ఆ డబ్బులు జేబులో వేసుకుంటుంటారు. ఇది చాలా అరుదుగా జరిగే గోల్మాల్. సాధారణంగా కండక్టర్లు ఇట్లాంటి దొంగపూళ్ళకు పూనుకోరు. కానీ అక్కడక్కడా కొందరుండక పోరు. వాళ్ళలో ఈ పాపారావు ఒకడై వుండవచ్చు. అంతవరకు అయితే పర్వాలేదు; అది పాపారావుకే పరిమితమైన గోల్మాల్ అవుతుంది.

అది చిన్న గోల్మాల్‌కాకుండా, పెద్ద కుంభకోణమయ్యే అవకాశంకూడా లేకపోలేదు దీనివెనుక పెద్దదొంగటికెట్లముఠా వుండివుండవచ్చు. అసలు దొంగనోట్ల మాదిర్నే దొంగటిక్కెట్లు అచ్చువేయించి కండక్టర్ల ద్వారా చెలామణిలోకి తెస్తూందా? ఇదొక పెద్దరాకెట్‌గా రాష్ట్రమంతా అల్లుకొనిపోయివుందా? ఏమీచెప్పలేము. ఇంత సందేహం ఎందుకు కలుగుతుందంటే, ఆ అమలాపురం బస్సు కండక్టరు అమ్మిన దొంగటిక్కెట్లు అతని ప్రేకిసంబంధించినవి కావట. అవి అతనికెట్లావచ్చాయి? ఒకవేళ పాతటిక్కెట్లు అమ్ముకొని వుంటాడను కొందామంటే, అతని ప్రేకిచెందినవేఅయి వుండాలికదా? అందువల్ల దీనివెనుక పెద్ద కుంభకోణం ఏదైనావుందా అని అనుకోవడానికి ఆస్కారం కల్గుతోంది.

ఇంతకూ ఆర్. టి. సి. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లున్నారు.కారణమేమిటో తెలియదు. ఒక్క పాపారావును సస్పెండ్ చేసినంతమాత్రాన సరిపోదు. దీనివెనుక ఇంకా కొంతమంది ఆసాములుండవచ్చు. పెద్దముఠాయే వుండవచ్చు. కొందరు 'పెద్ద' లకకూడా ఇందులో ప్రోక్యం వుండవచ్చు.

దేనికైనా ఆర్. టి. సి. అధికారులు ఆలస్యం చేయకుండా దర్యాప్తు జరిపితే కానీ నిజానిజాలు బయటపడవు.

★


## మాంసాహారులకు శుభవార్త

నెల్లూరు నడిబొడ్డున
పొగతోట సెంటర్‌లో

మీరు మెచ్చే, మీకు నచ్చే
మాంసాహార భోజన ఫలహారశాల

చికెన్ బిర్యాని, చికెన్ ఫ్రై, చికెన్ మసాలా
మటన్ బిర్యాని, మటన్ మసాలా, మటన్ ఫ్రై,
పరోటా దోసె, మా ప్రత్యేకత

## డీలక్స్ రెస్టారెంటు

(ఎయిర్ కండిషన్డ్)

నాన్ వెజిటేరియన్
టిఫిన్ అండ్ మీల్స్ హోటల్
ట్రంకురోడ్ (పొగతోట) నెల్లూరు.

ఒక పర్యాయం విచ్చేయండి.

పి. ఓబుల్ రెడ్డి,
మేనేజరు.

## ఇల్లు అమ్మబడును

నెల్లూరు స్టోన్‌హవున్‌పేట ప్రకాష్‌నగర్‌లో డోర్ నెం. 6/10. గోకుల నివాస్. 70 అంకణముల స్థలంలో షుమారు 46 అంకణముల కట్టుబడి గలిగి ఆధునిక వసతులన్నియూ కలిగిన ఇల్లు అమ్మబడును.

— వివరములకు —

అయితా సుబ్బరాయుడు
సాలెవీధి. - నెల్లూరు-2.
ఫోన్ : 367 పి. పి.

# Attention

TAKE A GLANCE at our Latest Prices

1. Degidat 150 Walts Automatic Voltage Stabiliser (suithble for solid state T V) Rs 225/
2. Digidat 200 walts Automatic Voltage Stabiliser [Suitable for Hybrid TV) Rs 250/-
3. Digidat Higain TV Booster Rs 250/-
4. 9 Element T. V. Antenna Rs. 250/-

Sure ; The Prices are really Competative and of excellent Quality Already more than HUNDRED customers are using our products in and arround NELLORE.

GUARANTEE:- All our Products are guaranteed for one FULL YEAR from all manufacturing defects So why Delay ?

Get in Touch with,

DIGITAL DATA CORPORATION
20/535, MULAPET NELLORE-524003,

# జిల్లావార్తలు

(5వ పేజీ తరువాయి)

...చుటూ చేసేలేదు. రోడ్డు ప్రక్కన ఒక హోటలు, ఒక పుస్తకాలంగడి వున్నాయి. అక్కడే బస్సులు వచ్చి ఆగిపోతుంటాయి. అదే బస్టాండనుకోవాలి. పక్కనే ప్రయాణీకులకోసం కట్టించిన పెద్దలాటికొక టుంది దానే అది ప్రయాణీకులకు ఉపయోగపడడంలేదు. ఒక్కసారిగా నాలుగైదు బస్సులువస్తే. నిలవడానికి చోటుండదు. రోడ్డుమీద నిలబాల్సిందే. అది ఇతర వాహనాల రాకపోకలకు అడ్డమవుతుంటుంది. ఉన్నస్థలంకొద్ది; అందులో ప్రయాణీకులంర్ద్ది. పైగా ఆ ప్రదేశం ఒక మరుగుదొడ్డిమాదిరి ఉంటుంది మరుగుదొడ్లంటూవున్నాయికానీ వాటిని శుభ్రం చేసిన పాపానపోయినట్లులేదు. అందువల్ల రోడ్డేపాయిఖానాగా మారిపోయింది.

షార్ కేంద్రం వల్లనైతేనేమి, తాలూకా కేంద్రం వగైరా ప్రాముఖ్యంవల్లనైతేనేమి వచ్చేపోయే జనంతో సూళ్ళూరుపేట ఎప్పుడూ రామందార్థిగా వుంటుంది. ఐతే దానికి తగిన బస్టాండు లేకపోవడం, ఉన్న బస్టాండు వరమఛండాలంగా వుండడం, ఐనా పంచాయతీ ప్రభువులు పట్టించుకొనక పోవడం. ఇదంతా సూళ్ళూరుపేట దురదృష్టం అనుకోవల్సిందేతప్ప, ఎవర్ని నిందించగలం చెప్పండి?

## రాపూరు రక్తదానం- విద్యార్థికి సన్మానం!

రాపూరు జూనియర్ కాలేజి విద్యార్థి ఒకరు ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడితే తోటివిద్యార్థి, ఎస్. దయాకరరెడ్డి అతనికి రక్తదానంచేసి ప్రాణాలు కాపాడట. ఆ విద్యార్థిని 12 తేది జరిగిన వార్షికోత్సవాలలో డి. ఇ. ఓ. శ్రీ జనార్ధనరావు సన్మానించారు. ఆసభలో శ్రీ పి. వి. కృష్ణయ్య వి. రామకృష్ణాచార్య, ఎస్. కె. గౌస్ బాషా, తదితరులు మాట్లాడారు. ప్రిన్సిపాల్ శ్రీ బి. రాజగోపాలరావు నివేదిక చదివారు. ఈ సభలోనే రిటైర్డు టీచరు శ్రీ పి. వి. రత్నం, హెడ్ క్లర్క్ శ్రీ బి. శ్రీరాములనుకూడా సన్మానించారు. చివర్న శ్రీ బి. రాజగోపాలరావు వందనాలు చెల్లించారు.

## పురిణి పాటలపోటీలు

కోవూరు తాలూకా పురిణి. లక్ష్మీ విజయకృష్ణ ఇంగ్లీషు మీడియంస్కూలు ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో లలిత సంగీతం, సినిమా పాటలపోటీలు జరుగుతాయట. పాల్గొనదలచినవారు వి. విజయకుమార్, పురిణి, కోవూరుతాలూకా, నెల్లూరుజిల్లా అన్న చిరునామాకు వ్రాస్తే వివరాలు తెల్పుతారు.

## ఆత్మకూరు నీటికరువు

ఆత్మకూరు తాలూకా చింతలపాలెం, కిష్టిపురం, దూబగుంట వగైరాగ్రామాల్లో అప్పుడే నీటికరువు ఆరంభమైంది. ఈ గ్రామాల్లో మంచినీళ్ల బావులులేవు; గుంటలమీదే ఆధారపడాలి. ఆ గుంటలు మార్చి ఎండలకే యింకిపోతున్నాయి. ఎండలు ఇంకాస్త ముదిరితే, గుక్క తడుపుకోనుకూడా బొట్టు నీరుండదు. పోయిన సెప్టెంబరులో ఇక్కడ ఒక బోర్ వెల్ దింపారు మళ్ళీ దానిగురించి పట్టించుకోనేలేదు. ఎన్ని అర్జీలిచ్చినా ఉపయోగం వుండడంలేదట. కలెక్టరు, ఎమ్మెల్యేలు ఆ గ్రామాలకు మంచినీరు ఇప్పించాలి.

## వెలగపన్నూరు రోడ్డు

సూళ్ళూరుపేట తాలూకా తుంగమడుగుకు ప్రభుత్వం ఒక క్రొత్తబస్సువేసిందని అది వెలగపన్నూరుమీదుగా నడుస్తుందని ఒకసారి వ్రాశాం. అయితే వెలగపన్నూరుకు బస్సురాదు, అందుకు బల్ డోజరు వచ్చేందుకుకూడామావూరికి దారిలేదు అంటున్నారు ఆవూరికిచెందిన ఒక విద్యార్థి.

వెలగపన్నూరుకు పోవాలంటే బుచ్చినాయుడు కండ్రిక, పోలిరెడ్డిపాళెం, దొరవారి సత్రం గ్రామాలలో ఎక్కడైనా దిగి నడిచిపోవాలట. ఎక్కడ దిగినా ఐదు మైళ్ళ లెఖ్ఖ లెఫ్ట్ అండ్ రైట్ తప్పదట.

ఇది హైవేస్ రోడ్డు. వెలగపన్నూరు వరకు కొత్తగా రోడ్డు వేయడానికి అధికారులు ఒక కాంట్రాక్టరును కూడా చాలాకాలం క్రిందనే నియమించారట. అయితే ఆ పుణ్యాత్ముడికి ఇంకా దయ కలిగినట్లు లేదు. ఎప్పటికి కలుగుతుందో మరి? ★

## కృషి నగర్

(6వ పేజీ తరువాయి)

ఆ స్వాగతంలో ఆయనొక శుభవార్తకూడా చెప్పారు. ఆ చుట్టుప్రక్కల ఎక్కడా ఆస్పత్రిలేదు కాబట్టి కృషినగర్ లో ఒక ఆస్పత్రి ఏర్పాటుచేయాలని, అందుకు కావలసిన లక్షరూపాయలవిరాళం శ్రీఆరుగుంట దశరథరామరెడ్డి ఇవ్వడానికి సిద్ధంగా వున్నారని శ్రీరామమూర్తిగారు ప్రకటించారు. వావిలేటిపాడు శాశ్వత గృహ పథకాన్ని కూడా సత్వరం పూర్తిచేయాలని ఆయన కోరారు.

ఈసభను ఉత్తరప్రదేశ్ మాజీగవర్నరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షించారు. బుడ్డరు చనిపోయిన గ్రామంపేరు 'కృషీనగర్' అని చెప్తూ, ఆ సంగతి తెలియక పోయినా అటువంటి పవిత్రనామం పెట్టుకోవడం హర్షదాయకమన్నారాయన.

జనార్దనరెడ్డి, ఇక్కడ ఆస్పత్రి ఏర్పాటుకు తన పూర్తి చేయూత వుంటుందని మాట ఇచ్చారు. పాఠశాలల ఏర్పాటును రాజకీయదృష్టితో చూడడం మానుకోవాలని ఆయన సూచించారు.

సభలో శాసనసభ్యులు శ్రీ సి. వి. శేషారెడ్డి, తె. వి. సుబ్బారెడ్డి, ఎల్. వెంకటరత్నంనాయుడు, డాక్టర్ బి.సుందరరామరెడ్డి వగైరాలుకూడా మాట్లాడారు.

తర్వాత పాఠశాల భవనంలో లైట్లకు విద్యుత్ శాఖ సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ వి. వి. రెడ్డి స్విచ్ - ఆన్ చేశారు. జిల్లాలో విద్యుదీకరణ చేయించుకొన్న ప్రాథమిక పాఠశాల భవనం బహుశా ఇదొక్కటేనేమో!

తర్వాత మంత్రికి నె. జి. ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ తరపున శ్రీ డి. కృష్ణారెడ్డి మంత్రికి ఒక వినతిపత్రం ఇచ్చారు. కృష్ణాపట్నం దగ్గర సముద్రంలోకి పోను ఇసుకమేట పెద్ద అడ్డంగా వుందని, ఒక డ్రెడ్జర్ (త్రవ్వోడ) తెప్పిస్తే ఎంతో ఉపయోగకరంగా వుంటుందని ఆ వినతిపత్రంలో మంత్రికి చెప్పారు. ఆయన సరేనన్నారు.

○ ○ ○

అంతకుముందు జనార్ధనరెడ్డిగారు ఇందుకూరుపేటలో ఎమ్మెల్యే గనుపాటి రామచంద్రారెడ్డిగారి 'సౌభాగ్య' సినిమా థియేటర్ కు రిబ్బను కత్తిరించారు. ఇందుకూరుపేట వంటి గ్రామంలో వుండవలసిన హాలు కాదనిపించేటంత అందంగా, ఆర్భాటంగా కట్టించారు ఆ సినిమా హాలును.

ప్రస్తుత సమాజంలో సినిమావంటి ప్రచార సాధనం ఇంకొకటిలేదు కాబట్టి సినిమా దర్శకులు, నిర్మాతలు సామాన్యమానవుడ్ని విజ్ఞానవంతుడ్ని చేయగల సినిమాలు నిర్మించాలని జనార్ధనరెడ్డిగారు విజ్ఞప్తి చేశారు.

ఈ సభనుకూడా గోపాలరెడ్డిగారే అధ్యక్షించారు. ఎమ్మెల్యే శ్రీ సి. వి. శేషారెడ్డి, సర్పంచ్ శ్రీ జె. మురహరి రావు మాట్లాడారు.

అది కాగానే ఇందుకూరుపేటలోనే ఒక సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలకు మంత్రి పునాది వేశారు. దీనికి లక్షరూపాయలు ఖర్చవుతుందట.

తర్వాత జగదేవిపేటలో హరిజన హౌసింగ్ కాలనీకి ప్రారంభోత్సవం. రెండు లక్షల యాభైవేల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఈ కాలనీలో యాభై ఇళ్ళు వున్నాయి. శాశ్వత గృహనిర్మాణ పథకం క్రింద కట్టిన కాలనీ ఇది. ఈ కాలనీలోనే 'ఇంటింటికి బల్బు' పథకానికి కూడా జనార్ధనరెడ్డిగారు స్విచ్- ఆన్ చేశారు. ఈ సభను ఎమ్మెల్యే శ్రీ సి. వి. శేషారెడ్డి అధ్యక్షించారు. ఎమ్మెల్సీ శ్రీ గనుపాటి రామచంద్రారెడ్డి మాట్లాడారు. ★




మరణం: 23 మార్చి 1978

ద్వితీయ వర్ధంతి

లలితా శివజ్యోతి ఫిలింస్ అధినేత

మానవతి, చరణదాసి, లవకుశ, రహస్యం,

సతీసావిత్రి చిత్రాల నిర్మాత

స్వర్గీయ

శ్రీ అల్లా రెడ్డి శంకరరెడ్డిగారి

స్మృతులను అపురూపంగా మనసుల్లో నిలుపుకొని వారి

ఆత్మశాంతికొరకు భగవంతుని ప్రార్థిస్తూ

-కుటుంబ సభ్యులు.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (AP)